ప్రజాశక్తి

సోమవారం 5 డిసెంబర్ 2022

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

తీరంలో నేవీ విన్యాసాల విందు

- యుద్ధనౌకలు, విమానాలు, జలాంతర్గాముల సందడి
- ఒళ్లు జలదరించేలా యుద్ధ ఘట్టాల ప్రదర్శన
- ఆనంద సాగరంగా మారిన నగరం
- పలు ప్రాజెక్టులను ప్రారంభించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

శత్రుమూకలపై దాడులు చేస్తున్న నావికులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ సాగర తీరం ఆదివారం సాయంత్రం నావికాదళ సాహస విన్యాసాలతో వీనుల విందుగా మారిపోయింది. 'రంయ్..రంయ్' అంటూ భారీ శబ్దాలను చేసుకుంటూ యుద్ధ వాతావరణం తలపించేలాగ నౌకాదళ విన్యాసాల ప్రదర్శన సాగింది. తూర్పు నౌకాదళానికి చెందిన యుద్ధనౌకలు, విమానాలు, జలాంతర్గాములు చేసిన సందడితో వీక్షకులు ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు. అనుకోకుండా యుద్ధమే గనక వస్తే ఎలాంటి సన్నాహాలు, సంసిద్ధతలు, శక్తి సామర్థ్యాలు మన నావికాదళం వద్ద ఉన్నాయో అవన్నీ కళ్లెదుట సాక్షాత్కరించాయి. 'సుప్రీం కమాండర్ ఆఫ్ ద ఆర్మ్‌డ్ ఫోర్సెస్'గా పిలవబడే భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖ తీరంలో జరిగిన విన్యాసాల విందుకు ముఖ్య అతిథిగా హాజరై 'అద్భుత విన్యాసాలకు' సాక్షిగా నిలిచారు. భారత నౌకాదళం ఏటా ఢిల్లీలో నిర్వహించే 'ఇండియన్ నేవీ డే డిసెంబర్ 4'కు ఈసారి విశాఖ ఆతిథ్యం ఇచ్చింది. నేవీ డే వేడుకలు మొట్టమొదటసారిగా డిల్లీకి బయట జరగడం విశేషం. ఈ జాతీయ వేడుకకు తూర్పు నౌకాదళం ఆతిథ్యం ఇవ్వాల్సి రావడం ఈ ప్రాంత ప్రజలకు మరింత ఆనందాన్నిచ్చే అంశంగా మారింది. నేవీ బ్యాండ్ మేళా శరత్ కుమార్ సింగ్ నేతృత్వంలో ఆకట్టుకునేలా సాగింది. 'కాల్ ఆఫ్ ద బ్లూ వాటర్స్' అనే ఫిలింలో గీతాలను ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు శంకర్‌మహదేవన్ ఆలపించారు.

నేవీ ఉత్సవ వేదికపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

విన్యాసాలను వీక్షిస్తున్న ప్రజలు

సముద్రాలదే కీలక పాత్ర : ద్రౌపది ముర్ము

'దేశాభివృద్ధిలో సముద్రాలు కీలక పాత్రపోషిస్తున్నాయి... జాతీయ సముద్ర ప్రయోజనాలకు భద్రత

మిగతా 2లో..

మాట్లాడుతున్న వి.వెంకటేశ్వర్లు

పోరాటాలకు సిద్ధంకండి

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - అనకాపల్లి : సమస్యల పరిష్కారానికి వ్యవసాయ కార్మికులు భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక దొడ్డి రామునాయుడు కార్మిక, కర్షక నిలయంలో ఆదివారం సంఘం 13వ జిల్లా మహాసభలు ఎం.సత్యనారాయణ, యు.సత్యవతి అధ్యక్షతన జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలతో పాటు పదో రత్నంగా భూ పంపిణీని చేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వ్యవసాయ కార్మికులు ఉద్యమిస్తారన్నారు. అనకాపల్లి జిల్లాలో పేదల భూములు అన్యాక్రాంతమవుతున్నాయన్నారు. వీటిని సమగ్ర భూ సర్వే హక్కుదారులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. 200 పనిదినాలకు పెంచి రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు సంఘం రాష్ట్ర మహాసభలు జంగారెడ్డిగూడెంలో జరుగనున్నాయని, ఆ సభల్లో రాష్ట్రవ్యాప్తంగా కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కార మార్గాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని అన్నారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన కోసం పోరాటం చేయడంతో పాటు మార్చి నెలలో భూ పోరాటాన్ని ఉధృతం

మిగతా 2లో..

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

వార్త 8లో..

అయోమయంలో జగనన్న గృహ లబ్ధిదారులు

వార్త 8లో..

విఒఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

వార్త 5లో..

హై రిస్క్ ప్రసూతి వార్డును ప్రారంభిస్తున్న మంత్రి రజని

వైద్య రంగానికి పెద్దపీట

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని

వార్త 2లో..

వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు

- 21 రోజుల్లో ఖాతాలో డబ్బులు జమ
- ఈ ఏడాది లక్ష్యం 32 వేల టన్నులు
- 379 ఆర్‌బికెల ద్వారా సేకరణ
- జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ నెంబర్లు ఏర్పాటు
- 'ప్రజాశక్తి'తో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

'జిల్లాలో వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించనున్నాం. 379 రైతు భరోసా కేంద్రాలను 78 క్లస్టర్లుగా గుర్తించాం. ఈ ఏడాది 32 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నాం. ఈ - క్రాప్, ఇకెవైసి చేసుకున్న రైతులు అందుబాటులోని ఆర్‌బికెలకు వెళ్లి తమ వివరాలను నమోదు చేసుకోవాలి. రైతులు నష్టపోకుండా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు లోబడివున్న ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయనున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమకానున్నాయి. గోనె సంచులు,

హమాలీలు, రవాణా ఏర్పాటు చేసుకున్న రైతుల ఖాతాల్లో ప్రభుత్వ నిర్ణయించిన డబ్బులు వేయనున్నాం. రైతులు తమ సమస్యలను తెలియజేసేందుకు కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటుచేశాం' - అని జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం.శ్రీలత తెలిపారు. 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు విషయాలను వెల్లడించారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే..

ధాన్యం కొనుగోలును ఎప్పటి నుంచి ప్రారంభించనున్నారు ?

వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు చేయనున్నాం. 379

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

తీరంలో నేవీ విన్యాసాల విందు

కల్పించే బాధ్యత నౌకాదళానిదే!' అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. భారత నౌకాదళ దినోత్సవ వేడుకకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన నావికాదళ విన్యాసాలను వీక్షించిన అనంతరం ప్రసంగించారు. దేశ సనాతన సంప్రదాయ, సంస్కృతీ చరిత్రను భవిష్యత్తుకు అన్వయించి ముందుకు సాగాలన్నారు. దేశంలో మూడువైపులా సముద్రం, నాలుగో వైపు ఎత్తయిన పర్వతాలతో మనది స్వాభావిక సముద్ర దేశం అని రాష్ట్రపతి వెల్లడించారు. దేశాభివృద్ధి, శ్రేయస్సులో మహాసముద్రాలు కీలకపాత్ర పోషించాయన్నారు. భారతదేశ దృక్కోణానికి అనుగుణంగా నావికాదళం శక్తిసామర్థ్యాలతో ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సభా వేదిక నుంచే ద్రౌపది ముర్ము తాను ప్రారంభించిన, శంఖుస్థాపన చేసిన పలు ప్రాజెక్టుల గురించి మాట్లాడారు. భారతదేశ సమగ్ర, సమ్మిళిత అభివృద్ధికి రహదారులు, గిరిజనులకు పాఠశాలలు, ఆర్ఒబిలు ఎంతో దోహదపడతాయని వెల్లడించారు. అంతరాలను పూడ్చుకునే అడుగులు ముందుకు పడితేనే అభివృద్ధి చెందిన భారతదేశంగా, కొత్త శక్తిగా అవతరిస్తుందని అన్నారు.

జనం అవస్థలు.. పాస్‌లపై కలెక్టర్ కార్యాలయానిదే పెత్తనం..

కరోనా మహమ్మారి విజృంభణ కారణంగా గడచిన రెండేళ్లు నేవీ డే విశాఖలో జరగలేదు. దీంతో అత్యధిక మంది ప్రజానీకం ఉమ్మడి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి కూడా ఈ సారి హాజరైనా సభా వేదిక పరిసరాల్లోకి రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. అత్యధికంగా పోలీసు, నేవీ ఆంక్షలు అమలయ్యాయి. విన్యాసాల కోసం జారీ అయిన పాస్‌లపైనా కలెక్టరేట్ పెత్తనం కనిపించింది. ప్రజలెవ్వరికీ పాస్‌లు అందలేదు. దీంతో వచ్చిన జనాలను ఎక్కడికక్కడే పోలీసులు అడ్డుకోవడం కనిపించింది. పాస్‌లు జిల్లా కలెక్టరేట్ అదుపులో పెట్టుకుని ప్రజలకు ఇవ్వకుండా కేవలం ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకే అమ్ముకోవడమో, పంచిపెట్టడమో జరిగింది. నావికాదళ అధికారులు వారి వారి ఉద్యోగ, అధికార, కుటుంబ సభ్యులకు పాస్‌లు జారీచేసుకున్నారు. దీంతో వేల సంఖ్యలో ప్రజలు పూర్తిస్థాయిలో విన్యాసాలను తిలకించలేక సుదూరం నుంచే వెనుతిరగడం ఆదివారం సాయంత్రం పలుచోట్ల కనిపించింది. చినవాల్తేరు జంక్షన్ వద్దనే వేల సంఖ్యలో జనాన్ని నిలిపేయడంతో వీరికి పూర్తిగా విన్యాసాలు (పై నుంచి వెళ్లే విమానాలు తప్ప) ఇంకేమీ కనపడలేదు.

వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు

ఆర్‌బికెల్లో రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవాలి. ఆర్‌బికెలను 78 క్లస్టర్లుగా గుర్తించాం. 17 కేంద్రాల్లో వెలుగు, 61 కేంద్రాల్లో పిఎసిఎస్‌లు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయనున్నాయి. క్లస్టర్లను మూడు కేటగిరీలుగా విభజించాం. రెండు వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి అవకాశమున్న కేంద్రాలను ఎ-కేటగిరిగానూ, వెయ్యి నుంచి రెండువేల టన్నుల కొనుగోలు కేంద్రాలను బి-కేటగిరిగానూ, వెయ్యి కంటే తక్కువ ధాన్యం కొనుగోలు చేసే కేంద్రాలను సి-కేటగిరిగానూ విభజించాం.

కొనుగోలు కేంద్రాల నిబంధనలేంటి ?

ధాన్యం విక్రయించే రైతులు ఇ - క్రాప్ నమోదు చేసుకొని, ఇకెవైసి చేసుకొనివుండాలి. ఆర్‌బికెలో తమ వివరాలు నమోదు చేసుకోవడానికి వచ్చిన రైతులకు ఏ రోజు తమ కళ్లం లేదా పొలాల్లో ధాన్యం నాణ్యత పరిశీలనకు వస్తామన్న కూపన్ టెక్నికల్ సిబ్బంది ఇవ్వనున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత, ప్రమాణాలను అనుసరించి ధాన్యం కొనుగోలు చేయనున్నాం. గోనె సంచులు, హమాలీలు, రవాణా ఖర్చులు రైతులు భరిస్తే వారి ఖాతాల్లో ప్రభుత్వ నిర్ణయించిన రేట్ల ప్రకారం డబ్బులు జమచేయనున్నాం. లేదంటే వెలుగు లేదా పిఎసిఎస్‌లు ఆ ఖర్చులు పెట్టుకోనున్నాయి.

ఈ ఏడాది ధాన్యం సేకరణ లక్ష్యమెంత ?

32 వేల టన్నుల ధాన్యం సేకరణకు అవకాశముందని అంచనా వేశాం. క్వింటా సాధారణ రకం ధాన్యానికి రూ.2040, గ్రేడ్ - ఎ రకానికి రూ.2060 చెల్లించనున్నాం. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం సరఫరా చేసిన 21 రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయి.

గోనె సంచులు సరిపడా ఉన్నాయా ?

ఆరు లక్షల సంచులు అవసరమవుతాయని అంచనా వేశాం. రెండు లక్షల సంచులు సిద్ధంగా వున్నాయి. ఈ ఏడాది గోనె సంచుల సమస్య లేకుండా ఏర్పాట్లు చేశాం.

రైతులు వారి సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి ?

ధాన్యం అమ్ముకొనేందుకు రైతుకు ఎటువంటి ఇబ్బందులెదురైనా ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబరు, కంట్రోల్ రూమ్ నెంబర్లు ఏర్పాటు చేశాం. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ నెంబర్లు 8008901584, 9963479148కు ఫోన్ చేయవచ్చు.

రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ప్రధాన కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నెంబరు 18004251903, టోల్ ఫ్రీ నెంబర్లు 1902 లేదా 155251కు తెలియజేయవచ్చు.

పోరాటాలకు సిద్ధంకండి

చేయనున్నామన్నారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి డి.వెంకన్న, నాయకులు కె.గోవిందరావు, ఇ.నరసింహమూర్తి, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు, గండి నాయనబాబు తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగానికి పెద్దపీట

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని - గోషాసుపత్రిలో హై రిస్క్ ప్రసూతి వార్డు ప్రారంభం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్రంలో వైద్య రంగానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి విడదల రజని అన్నారు. పాత నగరంలోని విక్టోరియా ప్రభుత్వ గోషాసుపత్రిలో రూ.కోటీ 15 లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన హై రిస్క్ ప్రసూతి వార్డును ఆమె ఆదివారం ప్రారంభించారు. ముందుగా ఆసుపత్రిలోని గర్భిణుల నిరీక్షణ గది, తదితర వాటిని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోషాసుపత్రికి గొప్ప చరిత్ర ఉందని, రానున్న కాలంలో నాడు - నేడు కింద అభివృద్ధి పనులు చేపట్టనున్నామని తెలిపారు. ఇప్పటికే సిఎస్ఆర్ నిధులు రూ.1.15 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. హైరిస్క్ ప్రసూతి వార్డును అన్ని వసతులతో తీర్చిదిద్దామని, ఇది 24/7గా పని చేస్తుందని తెలిపారు. ఆసుపత్రిలో గర్భిణులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. విద్యుత్ మరమ్మతు పనులు, తదితరమైన వాటితో పాటు దోమల మెస్ కూడా ఏర్పాటు చేశామన్నారు. అత్యవసర మరమ్మతులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రతి విభాగాధిపతికీ ఆయా విభాగాలలో అవసరమైన పనుల కోసం రూ.లక్ష చొప్పున నిధులు కేటాయిస్తున్నట్టు తెలిపారు. గోషాసుపత్రిలో నెలకు సుమారు 900 ప్రసవాలు జరగడం గొప్ప విషయమంటూ వైద్యుల సేవలను మెచ్చుకున్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మరింత మెరుగ్గా సేవలు అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వం నాడు - నేడు కింద ఆసుపత్రిలో సుమారు రూ.120 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు వివరించారు. ప్రతి వారం వివిధ విభాగాధిపతుల నుంచి రిపోర్టులు తీసుకొని, సమస్యలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ విద్య, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపేట వేస్తోందన్నారు. దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ నియోజక వర్గంలో ఉన్న కెజిహెచ్, గోషాసుపత్రిల్లో ఉన్న సమస్యలను శాసన సభలో చర్చించినట్టు తెలిపారు. గతంలో వివిధ జిల్లాల నుంచి పేషెంట్లు విషయమై ప్రజాప్రతినిధులు ఫోన్లు చేసేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని, అన్ని జిల్లాల్లో అన్ని వసతులతో ప్రభుత్వాసుపత్రులు అభివృద్ధి బాట పట్టాయని వివరించారు. ఆసుపత్రిలో ఒకే పడకపై ఇద్దరు గర్భిణులు ఉండేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి మారిందని తెలిపారు. అందరికీ సరిపడా పడకలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అదనపు డిఎంఇ సత్యవరప్రసాద్, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మైథిలి, డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ విజయలక్ష్మి, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు, గోషాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.ఉషా, ఎఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ బుచ్చిరాజు, ఎపిఎంఎస్ఐడి పి.ఎ.నాయుడు, ప్రొఫెసర్ డాక్టర్ గీతావందన, తదితరులు పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ కార్మికుల తొలగింపు చర్యలు ఆపాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పది సంవత్సరాలలోపు సర్వీసు ఉన్న 2 లక్షలా 40 వేల మంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను తొలగిస్తున్నట్లు నవంబర్ 28న డైరక్టర్ ఆఫ్ వర్క్స్ అకౌంట్స్ మెమో జారీ చేయటం దుర్మార్గమని సిఐటియు పేర్కొంది. ఈ మేరకు సంఘం విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం.శ్రీనివాసరావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగ ఫెడరేషన్ జెఎసి అనకాపల్లి జిల్లా చైర్మన్ వివి.శ్రీనివాసరావు, సిఐటియు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు ఆదివారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. తొలగింపు ఉత్తర్వులను తక్షణమే వెనుక్కు తీసుకొని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రలో వైపిసి అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తానన్న వాగ్దానం చేశారని గుర్తుచేశారు. కాంట్రాక్టర్ల వ్యవస్థ లేకుండా చేస్తానని చెప్పి, ముదనష్టపు ఆప్కాస్‌ను తీసుకువచ్చారన్నారు. రాష్ట్ర విభజన తరువాత 90 వేల మంది అవుట్‌సోర్సింగ్‌లో జాయిన్ అయ్యారన్నారు. అత్యధికమంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, అటెండర్లుగా ఉన్నారన్నారు. అవుట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామన్న జగన్ ఇప్పుడు పది సంవత్సరాలలోపు సర్వీసు ఉన్న కార్మికులను తొలగిస్తామని చెప్పడమంటే ఉద్యోగులను, కార్మికులను మోసగించడమే అవుతుందన్నారు.

ఆయుష్మాన్ ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : నగరంలోని పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆయుష్మాన్ ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు. కెజిహెచ్ ఎదురుగా ఏర్పాటైన ఆయుష్మాన్ ఆసుపత్రిని ఆదివారం ఆమె ఆసుపత్రి సిఇఒ డాక్టర్ స్వామితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కర్రి సీతారాం, గండి బాబ్జీ పాల్గొన్నారు.

ప్రభుత్వ వసతి గృహాల్లో సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్సన్ బాబు, శివారెడ్డి డిమాండ్ చేశారు. ప్రస్తుతం విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. అల్లిపురంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో ఆదివారం ఉమ్మడి విశాఖ జిల్లా ఎఐఎస్ఎఫ్ నిర్మాణ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విశాఖపట్నం బ్రాంచి ఆఫీసులు -
NAD కొత్తరోడ్, Opp.భాష్యం స్కూల్ రోడ్డు, గోపాలపట్నం.
లలిత ప్లాజా, ఫస్ట్‌ఫ్లోర్, బోయ్‌లండన్ షాప్ వెనుక, ద్వారకానగర్.
1st ఫ్లోర్, సీతారామనగర్, బిసి రోడ్, న్యూగాజువాక.
బిసి కాలనీ, బాలాజీనగర్, దుర్గమ్మ గుడిదగ్గర, అరిలోవ.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 27.12.2022 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1821.14 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంకట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

మహారాజశ్రీ భీమునిపట్నం ప్రధాన జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
O.S. 327/2018

Between:
ఆమలకంటి ఉమామహేశ్వరరావు వగైరాలు ...వాదులు
And:
కోట మల్లిఖార్జున వర ప్రసాద్ వగైరాలు ....ప్రతివాదులు

To
D5. పల్లి సన్యాసిరావు S/o లేటు లచ్చన్న, ఇంటినెం 6-74, చంద్రం పాలెం గ్రామం, మధురవాడ పంచాయతీ, చినగదిలి తాలుకా, విశాఖపట్నం జిల్లా.

పై నెంబరు దావాలో అనేకసార్లు పైకోర్టు నుండి నోటీలు పంపినా మీరు తీసుకోనందున మీకు నోటీసు నిమిత్తం పై దావా తే 29-12-2022దీకి వాయిదా ఉన్నది. కావున **తే 29-12-2022దీన ఉదయం 10-30 గం॥**లకు మీరు పై కోర్టువారి ఎదుట హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో పైదావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
J. Bheemasena Rao,
Advocate for Plaintiff
Vizianagaram,
Cell: 9441053628

In the Honourable Court of the MACT Cum Family Court Judge at Vizianagaram
M.V.O.P. No. 162/2021

Between:
Kallukuri Santhosh Kumar ....Petitioner
And:
Aravind Kumar Sharma and another ....Respondents

Notice to R1

Hg. Date:13-12-2022

Aravinda Kumar Sharma, S/o S.R. Sharma, Q.No.S 501, Auva Shakthi Vihar, Megadrigedda, Visakhapatnam District.

పై నెంబరు కేసులో మీకు అనేక పర్యాయములు సమన్లు పై కోర్టువారి నుండి పంపినను మీరు తీసుకోనందున పై తెల్పిన కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే13-12-2022దీ**కి వాయిదా ఉన్నది. సదరు కేసులో మీకు ఎట్టి ఆక్షేపణలు ఉన్నయెడల **తే 13-12-2022ది ఉదయం 10-30 గం॥**లకు మీరు పై కోర్టులో ప్రత్యక్షంగా కాని లేదా వకీలు గారి ద్వారా హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో సదరు కేసు మీ పరోక్షమందు తీర్మానించబడును.

G. Yalla Rao
Advocate,
Vizianagaram
Cell: 9491129188

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
O.S.432/2021

Between:
Chillapalli Siva Kumar **... Petitioner/Plaintiff**
And:
Sirigudi Venkata Rao and other **... Respondents/Defendants**

To
Respondent:
D-1: Sirigudi Venkata Rao, Son of Musalaya, Hindu aged 55 years, residing at Yendada Village, Gitam Post Bheemunipatnam mandal, Visakahpatnam.

Please take notice that the above case O.S 432 of 2021 filed by the petitioner for ad-interim injunction restraining the respondents/defendants, their henchmen and against from ever interfering with the petitioner's peaceful possession and enjoyment of the suit schedule property, and the same stands posted to **26-12-2022** for your appearance, and you should attend before the Honourable Court either personally or through an Advocate on the above mentioned date at about **10-30 A.M.** failing which the matter will be decided in your absence.

(By order of the Court)
P.V.V.V.Gajapathi Rao,
J.A.S.Jyothi,
Advocates, Visakhapatnam.
Visakhapatnam, Cell : 9705471797,
Date:01-12-2022 9154158158

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
I.A 696 of 2021 In O.S 432/2021

Between :
Chillapalli Siva Kumar **... Petitioner/Plaintiff**
And:
Sirigudi Venkata Rao and other **... Respondents/Defendants**

NOTICE

To
Respondent:
D-1: Sirigudi Venkata Rao, Son of Musalaya, Hindu aged 55 years, residing at Yendada Village, Gitam Post Bheemunipatnam mandal, Visakahpatnam.

Please take notice that the above case I.A 696 of 2021 in O.S 432 of 2021 filed by the petitioner for ad-interim injunction restraining the respondents/defendants, their henchmen and against from ever interfering with the petitioner's peaceful possession and enjoyment of the suit schedule property, and the same stands posted to **26-12-2022** for your appearance, and you should attend before the Honourable Court either personally or through an Advocate on the above mentioned date at about **10-30 A.M.** failing which the matter will be decided in your absence.

(By order of the Court)
P.V.V.V.Gajapathi Rao,
J.A.S.Jyothi,
Advocates, Visakhapatnam.
Visakhapatnam, Cell : 9705471797,
Date:01-12-2022 9154158158

డ్రెయినేజీ దుర్వాసనతో ఇబ్బందులు

రాజీవ్‌గృహకల్ప కాలనీలో డ్రెయినేజీల నుంచి వస్తున్న మురుగు నీరు

ప్రజాశక్తి -మధురవాడ : భూగర్భ డ్రెయినేజీల లీకులతో వెలువడుతున్న తీవ్ర దుర్వాసనతో ఆయా కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జీవీఎంసీ 5వ వార్డు పరిధి కొమ్మాది వైఎస్ఆర్ కాలనీ, మారికవలస రాజీవ్ గృహకల్ప, మారికవలస న్యూ కాలనీలో భూగర్భ డ్రెయినేజీలు నిర్మించి 15 ఏళ్లు కావస్తుంది. అప్పటి నుంచి ప్రతి నిత్యమూ ఏదో ఒకచోట ఇవి మరమ్మతులకు గురవుతూనే ఉన్నాయి. ఆ లీకేజీలిచ్చే చోట నివాసాల నుంచి బయటకు రావడంతో కింద ఫ్లోర్‌లో ఉన్నవాళ్లు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. దీంతోపాటు మ్యాన్‌హోల్స్ ఎక్కడకక్కడే బ్లాక్ అవ్వడంతో పొంగిపోర్లుతున్నాయి. దాని నుంచి వచ్చే దుర్వాసనతో చుట్టుపక్కల నివాసాల వారు, అటుగా ప్రయాణించేవారు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో ఈగలు, దోమలు వృద్ధి చెందుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కాలనీ వాసులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి స్పందన లేదని వారు వాపోతున్నారు. ఆయా కాలనీల్లో నిర్మించిన సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టిపి)లు కూడా సక్రమంగా పనిచేయకపోవడం కూడ ఒక కారణంని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆయా కాలనీల్లో పూర్తిస్థాయిలో మరమ్మతులు నిర్వహించాలని వారు కోరుతున్నారు.

మరమ్మతులు చేపడతాం

రాజీవ్ గృహకల్ప, వైఎస్ఆర్ కాలనీల్లో భూగర్భ డ్రెయినేజీ సమస్య ఎప్పటినుంచో ఉంది. దీనిపై కౌన్సిల్‌లో కూడా చర్చించాం. ప్రతిపాదన సిద్ధం చేస్తున్నారు. తొందర్లోనే సమస్య పరిష్కారమవుతుంది.

మొల్లి హేమలత
5వ వార్డు కార్పొరేటర్

నిత్యం లీకేజీలే...

కాలనీ ప్రారంభమైనప్పటి నుంచి ప్రతిరోజూ ఏదో ఒక చోట ఈ భూగర్భ డ్రెయినేజీ లీకులతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు చోట్ల ఈ మాన్‌హోల్స్ ఇంటి ముందు ఉండడంతో ఆయా బ్లాకుల్లో ఉన్న వారు మరింత ఇబ్బందిలు పడుతున్నారు. అధికారులు వచ్చి చూసి తాత్కాలిక మరమ్మతులు చెపట్టారే తప్ప పూర్తి స్థాయిలో పనులు నిర్వహించలేదు.

రాజ్ కుమార్
సిఐటియు నాయకులు

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ములగాడ : విద్యుదాఘాతంతో డాక్‌యార్డులో వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం... జివిఎంసి 60వ వార్డు పరిధి మల్కాపురం జనతా కాలనీ ప్రాంతానికి చెందిన ఆడారి జగన్నాథరావు (40) సృజన ఇంజినీరింగ్ కాంట్రాక్టర్ సబ్ కాంట్రాక్టర్ గోపి వద్ద వెల్డర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం రాత్రి విధులు నిర్వహిస్తున్న సమయంలో వెల్డింగ్ చేస్తుండగా కేబుల్ షార్ట్ అయి జగన్నాథరావు అక్కడికక్కడే మృతిచెందాడు. దీనిపై సంస్థ అధికారులు మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మల్కాపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. కుటుంబ సభ్యులకు, కాంట్రాక్టర్‌కు సమాచారం అందజేశారు. కుటుంబ సభ్యులు సంస్థ గేటు వద్దకు చేరుకొని బోరున విలపించారు. మృతదేహాన్ని ఐఎన్ఎస్ కళ్యాణి ఆసుపత్రికి తరలించారు. మల్కాపురం సిఐటియు నాయకులు సంస్థ వద్దకు చేరుకొని కాంట్రాక్టర్‌తో చర్చలు జరిపారు. చర్చల అనంతరం రూ.30 లక్షల నష్టపరిహారం చెల్లించటానికి నాయకులు సబ్ కాంట్రాక్టర్ గోపి అంగీకరించారు. ఈ చర్చల్లో సిఐటియు నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, కె.పెంటారావు, వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, పాల్గొన్నారు. మృతునికి భార్య జయ, ఇద్దరు పాపలు, ఒక బాబు ఉన్నారు.

విజయ దుర్గాదేవి ఆలయంలో చోరీ

ప్రజాశక్తి -మధురవాడ : పిఎం.పాలెం పోలీస్‌స్టేషన్ పరిధి టైలర్స్ కాలనీలో విజయదుర్గాదేవి ఆలయంలో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. స్థానికుల కథనం ప్రకారం... శనివారం రాత్రి ఒంటిగంటన్నర సమయంలో దుండగులు ఆలయం తాళాలను కట్ చేసి అమ్మవారి విగ్రహానికి ఉన్న బంగారు పుస్తెలతాడు, సూత్రాలతో పాటుగా హుండీని దొంగిలించారు. దొంగలు ద్విచక్రవాహనంపై హుండీతో పరారవ్వడాన్ని స్థానిక వ్యక్తి గమనించి ఆలయ ధర్మకర్తలకు సమాచారం అందించారు. వారి ఫిర్యాదు మేరకు పిఎంపాలెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం

ప్రజాశక్తి- కంచరపాలెం : మతి స్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైన ఘటన 53వ వార్డు పరిధి హుస్సేన్‌నగర్‌లో చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించి ఎయిర్ పోర్టు పోలీసుల కథనం ప్రకారం... హుస్సేన్ నగర్ ప్రాంతానికి చెందిన కొంకిపూడి కృష్ణకిషోర్ (39) గత నెల 24వ తేదీ ఉదయం 6 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు. రోజులు గడుస్తున్నా ఇంటికి చేరుకోకపోవడంతో అతడి తల్లి అన్నపూర్ణ ఆదివారం సాయంత్రం ఎయిర్ పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎయిర్ పోర్టు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహిళ అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి -మధురవాడ : పోతినమల్లయ్యపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నారు. దీనికి సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... జివిఎంసి 5వ వార్డు పరిధి వికలాంగుల కాలనీలో శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన వ్యక్తి తన భార్య కుమార్తెతో కలిసి అద్దె ఇంట్లో ఉంటున్నారు. అద్దె సకాలంలో చెల్లించకపోవడంతో ఇంటి యజమాని ఆదివారం ఖాళీ చేయించేందుకు అక్కడకు వచ్చారు. ఇంటికీ తాళం వేసి ఉంది. ఇంట్లో సామాన్లు బయటపెట్టి ఇల్లు ఖాళీ చేసేందుకు ఇంటి యజమాని ప్రయత్నించాడు. ఇంట్లో ఉన్న డ్రమ్ము నుంచి తీవ్ర దుర్వాసన వస్తోంది. అక్కడ చూడగా మృతదేహం కుళ్లి గుర్తుపట్టలేని విధంగా ఉంది. దీంతో యజమాని పిఎం.పాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎసిపి చొక్కా శ్రీనివాసరావు, సిఐ వై.రామకష్ణ సిబ్బందితో వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

శిల్పారామంలో నృత్యాలు చేస్తున్న కళాకారులు

శిల్పారామంలో శాస్త్రీయ, జానపద నృత్యాలు

ప్రజాశక్తి- పిఎం పాలెం: వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మధురవాడ శిల్పారామంలో జోష్ డాన్స్ అకాడమీచే శాస్త్రీయ, జానపద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి భజే భజేహం, భావములోన బాహ్యమునందున, గరుడ గమన, నోమి నోమన్నలారా, గాజులసప్పుడు, వదినకు ఒకసారి, లాల గూడా, మొక్కజొన్న తోటలో తదితర అంశాలను ప్రదర్శించారు. కళాకారులు పల్లవి, కుశాల్, లోహిత, యక్షిత, నిహార్, హర్షిత, దామిని, శాన్వి, రిథమ్, అమృత, కేశవి, జోస్య, హారిక, సారిక, రోషిని, యస్మిత నృత్యాలను ప్రదర్శించారని శిల్పారామం పరిపాలనాధికారి టి.విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు.

శ్మశాన వాటికలో విశ్రాంతి భవనం

ప్రజాశక్తి- తగరపువలస : జివిఎంసి ఒకటో వార్డు పరిధిలో ఉన్న శ్మశాన వాటికలో స్థానిక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన రూ.1.50 లక్షలతో నిర్మించనున్న విశ్రాంతి భవన నిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అక్కరమాని చినబాబు, శివ, ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి అలవర్చుకోవాలి

ఎంపిపి వాసురాజు

దుస్తులు అందుకున్న క్రికెట్ క్రీడాకారులతో ఎంపిపి వాసురాజు

ప్రజాశక్తి -భీమునిపట్నం : క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని ఎంపిపి దంతులూరి వెంకట శివ సూర్యనారాయణరాజు (వాసు రాజు) క్రీడా కారులకు సూచించారు. స్థానిక జివిఎంసి క్రికెట్ స్టేడియంలో ఫ్రీడం కప్ క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో మండలంలోని తాళ్లవలస పంచాయతీకి చెందిన గోల్డెన్ ఈగల్ జట్టుకు ఆదివారం రూ.20 వేలు విలువైన క్రీడా దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాకమర్రి ఎంపిటిసి సభ్యులు చెల్లూరి నగేష్‌బాబు, వైసిపి నాయకులు చిల్ల హరి, ఎబిసి కార్యదర్శి అక్కరమాని లోవరాజు, గోల్డెన్ ఈగల్ జట్టు కెప్టెన్ వి.సంతోష్‌కుమార్, వి.వెంకట్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సాయం

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సాయం చేస్తున్న కోరాడ రాజబాబు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు పరిధి గొల్లవీధిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధమైన నిరాశ్రయులైన బాధిత కుటుంబానికి టిడిపి ఆధ్వర్యాన సాయం చేశారు. నిత్యావసర సరుకులు, దుస్తులు, కొంత నగదును పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు బాధిత కుటుంబానికి ఆదివారం అందజేశారు. బాధితులు అప్పలనరసమ్మ, ఎర్రయ్యరెడ్డిని పార్టీ నాయకులు ముందుగా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గొలగాని నరేంద్ర కుమార్, టిడిపి నాయకులు ఎం.సంజీవకుమార్, గండిబోయిన పోలిరాజు, కొక్కిరి అప్పన్న, డి.సత్యనారాయణ, కె.కామేష్ పాల్గొన్నారు.

సింహగిరిపై ఘనంగా గీతా జయంతి

ప్రజాశక్తి-సింహాచలం: గీతా జయంతిని పురస్కరించుకొని సింహాచలం దేవస్థానానికి చెందిన కృష్ణాపురం గోశాల నందు దేవస్థానం ఇన్‌ఛార్జి ఇఒ వి.త్రినాథరావు గోపూజ నిర్వహించారు. అనంతరం గోశాలలో నూతనంగా నిర్మించిన షెడ్డును పరిశీలించి గోవులకు షెడ్ నిర్మాణాలకు సహకరించిన ట్రస్ట్ బోర్డు సభ్యులు సంపెంగ శ్రీనివాసరావును అభినందించారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. అనంతరం సింహగిరిపై శ్రీ వాసుదేవా గీత నృత్య పాఠశాల విద్యార్థులచే గీతా పారాయణం నిర్వహించారు. ఈ పారాయణలో పాల్గొన్న విద్యార్థులకు ఇఒ మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చక సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

అన్న సమారాధన

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ అయ్యప్ప సేవా పీఠం వద్ద భక్తులకు ఆదివారం నిర్వహించిన నిత్యాన్నదాన కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆర్.రవినాగేశ్వరరావు ఆర్థిక సాయంతో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సేవా పీఠం ధర్మకర్త గాడు తాతినాయిడు, వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ పెదబాబు, జెడ్‌పిటిసి సభ్యులు గాడు వెంకటప్పడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బి.మణిశంకరనాయుడు, ఎఎంసి చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, సింగనబంద, దాకమర్రి సర్పంచులు గాడు వెంకటనారాయణ, చెల్లూరి పైడప్పడు, వైసిపి నాయకులు గాడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం

ప్రజాశక్తి -గాజువాక : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేయటమే సిఐటియు విధానమని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాసరావు అన్నారు. భెల్ కళాభారతిలో ఆడిటోరియంలో బిహెచ్ఇఎల్ సిఐటియు 13వ మహాసభ నిర్వహించారు. దీనికి కెఎం.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం చేయటమే లక్ష్యమన్నారు. బిహెచ్ఇఎల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జిటిపి ప్రకాష్ మాట్లాడుతూ, కంపెనీ రక్షణ కోసం ఎన్నో పోరాటాలు చేశామన్నారు. భవిష్యత్తులో ఐక్య కార్యచరణతో మరిన్ని కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గత మూడేళ్ల కార్యక్రమాలపై రివ్యూ చేశారు. కార్యక్రమాలపై సమీక్ష చేసుకొని, భవిష్యత్తు కర్తవ్యాలపై ముందుకు పోవాలని నిర్ణయించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

నూతన కమిటీ ఎన్నిక

యూనియన్ గౌరవాధ్యక్షులుగా ఎస్.జ్యోతీశ్వర రావు, ఉప గౌరవాధ్యక్షులుగా బోగేసు, అధ్యక్షులుగా కె.విజయ్ కుమార్, సహాధ్యక్షులుగా కె.పవన్‌కుమార్, సీనియర్ వర్కింగ్ అధ్యక్షులుగా వశిష్ట కృష్ణమూర్తి, ఎస్.వెంకట్రావు, ఉపాధ్యక్షులుగా జి.చిన్నబాబు, కె.కేష్య, పేరిశెట్టి కనకారావు, ప్రధాన కార్యదర్శిగా జిటిపి ప్రకాష్, సహ ప్రధాన కార్యదర్శిగా ఎస్.అప్పారావు, ఎ.తిరుపతిరావు, సీనియర్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వి.శ్రీనివాసరావు, పి.శివరాం, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆర్.జనార్ధనరావు, జి.రాంబాబు, సహ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సిహెచ్‌వి.నారాయణ, బి.కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శిగా బి.లక్ష్మణరావు, ప్రచార కార్యదర్శిగా సనపాల జగన్నాధరావు, కోశాధికారిగా కందుల నారపరెడ్డి ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న కెఎం.శ్రీనివాసరావు

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సిఐ శ్రీనివాసరావు

రౌడీలు సత్ప్రవర్తనతో మెలగాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : రౌడీలు సత్ప్రవర్తనతో మెలగాలని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాసరావు సూచించారు. స్టేషన్ ఆవరణలో ఆదివారం రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గొడవలు, సెటిల్‌మెంట్లులో జోక్యం చేసుకోకుండా క్రమశిక్షణతో పనిచేసుకోవాలన్నారు. లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అదీప్‌రాజు తదితరులు

జయహో బిసి సభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెందుర్తి : ఈ నెల 7న జరగబోయే జయహో బీసీ సభకు సంబంధించిన పోస్టర్‌ను రాంపురం వైసిపి కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదీప్‌రాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బీసీలకు సముచిత స్థానం కల్పించారని చెప్పారు. ఈ సభలో బీసీలకు చేయబోయే కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరిస్తారని తెలిపారు. అభిమానులు కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కీళ్ల అప్పారావు, త్రినాథ్, ఎల్‌బి.నాయుడు, దాసరి రాజు, కోన శీను, గనిశెట్టి కనకరాజు, దేవి, సంభా ఆదిరెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణరాయపురంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 94వ వార్డు పరిధి కృష్ణరాయపురం సమీపంలోని ఎన్ఎడి కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టినకాలనీ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. కాలనీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బిటి మూర్తి మాట్లాడుతూ, అసోసియేషన్ తరపున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందని, రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అనంతలక్ష్మి, ట్రెజరర్ అప్పారావు, కమిటీ సభ్యులు కృష్ణ, సత్యనారాయణ, నారాయణమ్మ, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సందడిగా పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి-గాజువాక: గాజువాక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1975-76లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో సమావేశమయ్యారు. గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులు రావు మాస్టర్, ఎంవిఎస్ శర్మ, అప్పలనాయుడు, రవీంద్ర, నరసింహులు, సన్యాసమ్మ, రామలింగం, శేషరావు, చిన్నతాతలను సన్మానించారు. పాఠశాలకు అవసరమైన బెంచిల నిర్మాణం కోసం రూ.42 వేలును విరాళంగా ప్రధానోపాధ్యాయులు అరుణ్‌కుమార్‌కు అందజేశారు.

సెయింట్ ఆన్స్ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి - ములగాడ : స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థినులు రకరకాల ఫుడ్ స్టాల్సును, ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటుచేశారు. ఈ ఎగ్జిబిషన్ స్టాల్స్‌లో వారు తయారుచేసిన వంటకాలను, కళాకృతులను ప్రదర్శించారు. అమ్మకాలు కూడా చేశారు. పుదీనాతో చేసిన కూల్ డ్రింక్, రవ్వ కేసరి, మురి మిక్సర్, శాండ్ విచ్ తదితర వంటకాలు ఆకర్షించాయి. చేతితో తయారుచేసిన అల్లికలు, బొమ్మలు, చిత్రాలు, వాల్‌పెయింటింగ్స్‌కు విశేష స్పందన లభించింది. వీటిని స్టూడెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రదర్శనను సెయింట్ ఆన్స్ యాజమాన్యం, అధ్యాపకులు, సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు, టీచర్లు, పెద్ద సంఖ్యలో తిలకించారు. ఇటువంటి ఎగ్జిబిషన్స్ వల్ల సృజనాత్మకత పెరుగుతుందని, ఆత్మీయ బంధాలు బలపడతాయని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ జానీస్ అన్నారు.

ఘంటసాలకు భారతరత్న ఇవ్వాలి

ప్రజాశక్తి-సిరిపురం : భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఉద్యమించి పద్దెనిమిది నెలలు జైలు జీవితం అనుభవించిన ఘంటసాలకు భారత రత్న ఇవ్వాలని కళా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఆదివారం ఆర్‌కె.బీచ్ రోడ్డులోని ఘంటసాల విగ్రహం వద్ద శత జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఘంటసాల ఇరవై ఏళ్ల ప్రాయంలో తన పాటలు, రచనలతో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. సాగర తీరంలో ఉన్న ఆయన విగ్రహాన్ని జిల్లా యంత్రాంగం పట్టించుకోకపోవడం దుర దృష్టకరమన్నారు. మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ, ఎన్ని తరాలు మారినా ఘంటసాల గీతాలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో ఏడీసీపీ మహ్మద్ ఖాన్, కొణతాల రాజు, బొమ్మిడి సత్యనారాయణ, ఆడారి రామకృష్ణ, విద్యార్థి వెంకటరావు, ఎంవి.రాజశేఖర్, సినీ నిర్మాత పిఎన్.తిలక్, కెఎస్.ప్రకాష్, ఇందిరాసాహిణి, టి.రాధారాణి తదితరులు హాజరై ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ముందుగా ఘంటసాల స్వర నిరాజనం పేరిట నిర్వహించిన సినీ సంగీత విభావరిలో డి.ఆనందరావు, సాహిణి పాడిన నాలోని రాగమీవే, బొమ్మిడి సుజాతా మూర్తి పాడిన నన్నుదోచు కుందువటే, ఖాన్ పాడిన భలే మంచి రోజు, లోకేష్, స్వరూప పాడిన ఊహలు గుస గుస లాడే, త్యాగరాజు, మను పల్లా పాడిన మధురాతి మధురం వంటి కొన్ని గీతాలు ప్రేక్షకుల ప్రశంసలు పొందాయి.

ఘంటసాల విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దాడి సత్యనారాయణ తదితరులు

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-సిరిపురం : రేసపువానిపాలెం స్వర్ణభారతి స్టేడియంలో సెవెన్ హిల్స్ హాస్పిటల్స్ నిర్వహించిన ఉచిత మెగావైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. 1200 మందికి ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ పాలసీ స్టడీస్ డైరెక్టర్ ఎ.ప్రసన్నకుమార్, వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్‌పి.రవీంద్ర, అర్జున అవార్డు గ్రహీత బాక్సర్ జయరాం శ్రీధర్, జీవీఎంసీ సిఎంహెచ్ఓ డాక్టర్ శాస్త్రి, సెవెనహిల్స్ హాస్పిటల్ సిఇఒ, వింగ్ కమాండర్ ఎంకె.బోస్ తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి శిబిరాలు పేదలకు ఎంతో మేలు చేకూరుస్తాయన్నారు. నిర్వాహకులను అభినందించారు.

మంత్రి రజనిని సత్కరిస్తున్న కెకె.రాజు

మంత్రి రజనికి సత్కారం

ప్రజాశక్తి-సీతమ్మధార : విశాఖపట్నం విచ్చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనిని ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసిన అనంతరం సత్కరించారు.

ఘనంగా తాజ్ మసీదు వార్షికోత్సవం

వార్షికోత్సవంలో పాల్గొన్న సురేష్ యాదవ్

ప్రజాశక్తి - ములగాడ : జివిఎంసి 59వ వార్డు పరిధి ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీలోని తాజ్ మసీదు 30వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు వైసిపి అధ్యక్షులు సురేష్‌యాదవ్ హాజరయ్యారు. ఆయనకు మత పెద్దలు ఘన స్వాగతం పలికారు. దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌యాదవ్ మాట్లాడుతూ, అల్లా ఆశీస్సులు అందరి మీద ఉండాలన్నారు. తాజ్ మసీద్‌పైన మొదటి ఫ్లోర్‌కు సుమారు రూ.25 లక్షలతో అతి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్ సహకారంతో మసీదు నిర్మాణానికి అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. పుర్రె సురేష్ యువసేన బృందం 200 వాట్స్ ఎలక్ట్రికల్ ఫ్లడ్లైట్‌ను మసీదుకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు ముతూవల్లి, వల్లి, జిలాని, ఖాలిశా, అలీ, దస్తగిరి, నాగూర్, జిలాని ముస్తఫా, ఖాన్, సీనియర్ నాయకులు ఎం.పెంటారావు, గాలి సన్యాసిరావు, కోరాడ శ్రీను, బుల్లాబ్బాయి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన బాలల కమిషన్

ప్రజాశక్తి -గాజువాక : అక్కిరెడ్డిపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం ఆదివారం సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఎంతమంది పిల్లలు ఉన్నారు, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. సిబ్బంది కచ్చితంగా వస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు జిల్లా బాలల సంరక్షణ అధికారి సత్యనారాయణ, ఐసిడిఎస్ సిడిపిఓ నేలవేణి, గాజువాక మండల విద్యాశాఖ అధికారి నాయుడు పాల్గొన్నారు.

సొంటి నాగరాజు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-సీతమ్మధార : బిసి సేన ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సొంటి నాగరాజు జన్మదిన వేడుకలు సీతంపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొంటి నాగరాజు మాట్లాడుతూ, బీసీ సేన మరింత పటిష్టంగా చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన సిటీ ప్రెసిడెంట్ పోతిబంతి హరికృష్ణ పాల్గొన్నారు.

మల్లవరంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి -అచ్యుతాపురం : మల్లవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు, అనకాపల్లి ఎంపీ బివి సత్యవతి, డిసిసిబి మాజీ చైర్మన్ యు సుకుమారవర్మ , ఎంపిపి కోన సంధ్యా బుజ్జి ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే, తదితరులు అంబేద్కర్ జీవిత విశేషాలను, రాజ్యాంగరచన, తదితర అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిన్నం రాజు వాసు, ఎంపిటిసి రావి నాగలక్ష్మి శోభన్ బాబు, దళిత నాయకులు విగ్రహావిష్కరణ ఆర్గనైజర్ బిలా అప్పారావు, రాష్ట్ర దళిత నాయకులు బొడ్డు కల్యాణరావు, కవి, రచయిత డాక్టర్ మాటూరి శ్రీనివాస్, బయ్యే మల్లయ్య, దళిత బహుజన ఫ్రంట్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బూసి వెంకటరావు, విశాఖ దళిత సంఘాల ఐక్యవేదిక కన్వీనర్, పాల్తేటి పెంటారావు గ్రామ సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

బస్సు షెల్టర్ ప్రారంభం

: మల్లవరం గ్రామంలో రూ.మూడు లక్షలతో నిర్మించిన బస్ షెల్టర్‌ను ఆదివారం ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు ప్రారంభించారు. డిసిసిబి మాజీ చైర్మన్ యు సుకుమార్ వర్మ, గ్రామ సర్పంచ్ పిన్నమరాజు వాసు, ఎంపిపి కోన సంధ్య బుజ్జి, గంగిరెడ్డి రాము రావి శోభన్ బాబు చిన్ని శ్రీనివాసరావు భీముని వెంకటేశ్వరరావు కె విమలానాయుడ పాల్గొన్నారు.

బిసి సదస్సు జయప్రదానికి సన్నాహాలు

నియోజకవర్గానికి పది బస్సులు :ధర్మశ్రీ

సదస్సుకు సంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ, బీసీ నేతలు

ప్రజాశక్తి- చోడవరం : ఈనెల 7న విజయవాడలో నిర్వహించే వైసిపి జయహో బీసీ సదస్సును విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, అనకాపల్లి జిల్లా వైసిఇ అధ్యక్షుడు ఎమ్మెల్యే ధర్మశ్రీ కోరారు. ఈ మహాసభకు నియోజకవర్గానికి పది బస్సులు కేటాయించామన్నారు. సదస్సుకు 89 వేల మంది ప్రజలు, బిసి ప్రతినిధులతోపాటు మరో 20 వేల మంది పార్టీ ప్రతినిధులు ఉంటారన్నారు. ఆరో తేదీ ఉదయం 9 గంటలకు వాహనాలు బయలుదేరుతాయని, ప్రయాణించే వారికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వైసిపి ప్రభుత్వం బిసిలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి గౌరవిస్తోందని, జిల్లా మండల గ్రామస్థాయి పదవుల్లో 50శాతం బిసిలకు కేటాయించడమే ఇందుక నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, వైకాపా నాయకులు బొడ్డేటి సూర్యనారాయణ, పళ్ళ నర్సింగరావు, మళ్లీ స్వామి నాయుడు, జి సత్యనారాయణ, శ్రీరామమూర్తి, బొడ్డు ప్రసాదు, కోన చందర్రావు, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

చోడవరం, వడ్డాది ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ పనులకు గంధవరం వద్ద స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆదివారం శంకుస్థాపన చేశారు. రూ.113 కోట్లతో రావికమతం మండలం అజ్జాపురం నుండి చోడవరం మండలం గంధవరం వరకు రోడ్డు పనులు చేపట్టనున్నమని తెలిపారు. ఇప్పటివరకు విస్తరణలో భాగంగా అర్జపురం నుండి వడ్డాది వరకు మధుముల నిర్మాణం పూర్తయిందని, వడ్డాది నుండి గంధవరం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న అడ్డంకులను తొలగించి, 50 అడుగులు వెడల్పు ఉండేల నూతన రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

విఒఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న వివి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- అనకాపల్లి : రాష్ట్రంలో వెలుగు విఒఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలని విఒఎల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వివి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఎపి వెలుగు విఒఎ, యానిమేటర్స్ ఉద్యోగుల సంఘం, అనకాపల్లి జిల్లా మూడవ సభ జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు, విఒఎల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రూపాదేవి మాట్లాడుతూ ఉద్యోగ భద్రత, మూడు సంవత్సరాల కాల పరిమితి జిఒ రద్దు కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. విఒఎలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్న వెలుగు విఒఎలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈనెల 29 30 తేదీల్లో అనకాపల్లిలో జరగనున్న విఒఎల రాష్ట్ర మహాసభలను, 29న ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

విఒఎల జిల్లా కమిటీ నూతన కార్యవర్గం

ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా విఒఎల యూనియన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవాధ్యక్షులుగా వివి శ్రీనివాసరావు, అధ్యక్షులుగా కె.సూరిబాబు, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ రూపాదేవి, కోశాధికారిగా కె లక్ష్మి ప్రసన్న ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా రాజేష్, మాణిక్యం, కనక, రమణమ్మ, జ్యోతి, దేవి, సత్యవతి, ఎస్ వి రమణ, సిహెచ్ దేవి, సోము నాయుడు, భవాని, గుణ, అప్పలనాయుడు, డి లక్ష్మి, చిన్నమ్మలు, రాము, సత్యం, వెంకటేష్, వెంకటలక్ష్మి, రమా, ఉమాలతో కూడిన 30 మందిని ఎన్నుకున్నారు.

కె.సూరిబాబు

సిహెచ్.రూపాదేవి

రైతాంగ సమస్యలపై ఎంపీకి వినతి

ఎంపీ సత్యవతికి వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నేతలు

ప్రజాశక్తి- అనకాపల్లి : దేశంలో రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ద్రోహం, నెరవేర్చని హామీలు, కనీస మద్దతు ధర, న్యాయపరమైన గ్యారెంటీ, సంపూర్ణ రుణ విముక్తి తదితర సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ఎంపీ సత్యవతికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన మూడు రైతు చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో రైతాంగం చేసిన పోరాటం నేపథ్యంలో ప్రభుత్వం తరపున రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి సంజయ్ అగర్వాల్ హామీ ఇచ్చి ఉద్యమం ఉపసంహరించాలని కోరారన్నారు. హామీలో భాగంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు, కనీస మద్దతు ధర చట్టం, 2022 విద్యుత్ సంస్కరణల బిల్లు ఉపసంహరణ వంటి హామీలు ఇచ్చి ఏడాది అవుతున్నా నేటికీ నెరవేర్చలేదన్నారు. అలాగే ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమ కారుల కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకష్ణ, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజు, కోశాధికారి గండి నాయన బాబు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి వెంకన్న పాల్గొన్నారు.

బార్క్ నిర్వాసితుల సమస్యలపై పోరాటం

అఖిలపక్ష సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం

సమస్యలపై నినదిస్తున్న అఖిలపక్ష పార్టీల నేతలు

ప్రజాశక్తి -అచ్యుతాపురం: బార్క్ నిర్వాసితుల సమస్యలపై పోరాటం అవసరమని అఖిలపక్ష పార్టీల నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆదివారం దోసూరు పంచాయతీ రావిపాలెం గ్రామంలో బార్క్ నిర్వాసితుల సమస్యలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాసితుల సమస్యలపై చర్చించారు. ప్రధానంగా బార్క్ కోసం సేకరించిన డిపట్టా భూములకు వెంటనే నష్టపరిహారం చెల్లంచాలనీ, భూములు కోల్పోయిన నిరుద్యోగ యువతకు ఆర్ నెంబర్ ఇచ్చి శాశ్వత ఉపాధి కల్పించాలని కోరారు. రావిపాలెం గ్రామాన్ని తరలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఐదు సెంట్లు ఇళ్లస్థలాన్ని, ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. తమ సమస్యలపై ప్రభుత్వం, అధికారుల నుంచి సానుకూల స్పందన రాకుంటే, బార్స్‌కు తమ భూములు అప్పగించేది లేదని, బార్క్ ప్రహరీ నిర్మాణాన్ని అడ్డుకోవాలని సమావేశంలో నిర్ణయించినట్లు రైతులు, అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు.. పోరాట నిర్ణయానికి సంఘీభావం తెలుపుతూ నినాదాలు చేశారు. జెడ్‌పిటిసి నర్మాల కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజన రమేష్ కుమార్, సిఐటియు నేత రొంగలి రాము, విశ్రాంత ఉపాధ్యాయుడు రాజన అప్పారావు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రీ అప్పారావు, తమరాల తాతబాబు, చోడిపల్లి దేముడు, రైతులు పాల్గొన్నారు.

నేడు సర్పంచులు, ఎంపిటిసిలకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి- కె.కోటపాడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు సోమవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపిడిఒ కాంద్రేగుల శచీదేవి తెలిపారు. శిక్షణ తరగతులకు సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లు హాజరవుతారని తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో గ్రామ, బ్లాక్, జిల్లాస్థాయి. ప్రణాళికల తయారీపై అవగాహన కల్పిస్తారని తెలిపారు.

ఆక్రమిత గెడ్డలో హెచ్చరిక బోర్డు

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ఆక్రమిత గెడ్డను పరిశీలిస్తున్న రెవెన్యూ సిబ్బంది, పక్కనే హెచ్చరిక బోర్డు

ప్రజాశక్తి - పరవాడ : మండలంలో దేశపాత్రునిపాలెంలో గెడ్డల కబ్జాపై రెవెన్యూ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. 'యథేచ్ఛగా గెడ్డలు కబ్జా' అనే శీర్షికతో గురువారం ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన కథనానికి పరవాడ తహసీల్దార్ వి.ప్రకాశరావు స్పందించారు. వివరాల్లోకి వెళితే దేశపాత్రునిపాలెం సర్వే నెంబర్ 305/1లో గెడ్డ వాగును రాత్రి సమయంలో చదును చేసి పూడ్చేశారు. గెడ్డ కబ్జా విషయాన్నీ ప్రజాశక్తి కథనం ప్రచురించింది. దీనితో తహశీల్దార్ చర్యలు తీసుకున్నారు. దేశపాత్రునిపాలెం సర్వే నెంబర్ 305/1లో ఎ.28.5 సెంట్లు గెడ్డవాగు ఉంది. ఇందులో 0.51ఎకరాల భూమిని ఆక్రమణదారులు పూడ్చేసినట్లు రెవిన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు గుర్తించారు. ఆక్రమణకు గురికాకుండా కందకం తవ్వించారు. భూమిని స్వాధీనం చేసుకొని ఆదివారం సర్వే నెంబర్ 305లో ప్రభుత్వ భూమి అని తెలుపుతూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. పరవాడ తహశీల్దార్ వి.ప్రకాశరావు 'ప్రతి స్పందన' ప్రకటన ఇస్తూ ప్రజాశక్తితో మాట్లాడారు. ప్రభుత్వ భూములు, చెరువులు గెడ్డలు ఎంతటి వారైనా ఆక్రమించితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలి

ప్రజాశక్తి -అనకాపల్లి : ఎన్నికల విధులు, జనగణన విధుల నుంచి మినహాయింపునిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, మిగతా బోధనేతర పనులన్నింటి నుంచి మినహాయించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఆచంట రవి, సీనియర్ నాయకులు పిళ్ల శ్రీనివాసరావు కోరారు.ఎన్నికల విధులు, జనగణన నుంచి తప్పించినట్లే నాడు నేడు పనులు, మరుగుదొడ్లకు ఫోటోలు తీసే విధులు, జెవికె కిట్ల పంపిణీ, ఎండిఎం ఫొటోస్ అప్‌లోడ్ వంటి ఇతర పనుల నుంచి మినహాయించాలని కోరారు. ప్రతి ఉన్నత పాఠశాలకు ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు మంజూరు చేయాలని కోరారు.

రోడ్డు విస్తరణ బాధితులకు పరిహారం పెంచి చెల్లించాలి

సమావేశమైన రోడ్డు విస్తరణ బాధితులు

ప్రజాశక్తి -అచ్యుతాపురం : అనకాపల్లి, అచ్చుతాపురం రహదారి విస్తరణలో ఆస్తులను కోల్పోతున్న హరిపాలెం గ్రామ బాధితులకు గజానికి రూ.15వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆదివారం సమావేశమైన గ్రామ విస్తరణ బాధితులు ఏకగ్రీవంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న బాధితులందరూ సన్నకారు, పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారేనని, రహదారి విస్తరణలో నష్టపోతున్న బాధితులందరికీ పరిహారం పెంచడంతోపాటు ఆర్ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని, ఇళ్ల స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు సమావేశంలో ఎపి కౌలు రైతుల సంఘ జిల్లా ప్రతినిధి కాంద్రేగుల రామ సదాశివరావు, హరిపాలెం మాజీ సర్పంచ్ కాంద్రేగుల సూర్య నారాయణ, సరగడం ఈశ్వరరావు, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ ఎంఎం.నాయుడు, పాలసంఘం మాజీ అధ్యక్షులు మారిశెట్టి రామారావు, సిపిఎం నేత బుద్ధ రంగారావు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అందరికీ సముచిత స్థానం

విద్యార్థులకు బ్యాట్లను పంపిణీ చేస్తున్న మంత్రి అమర్

ప్రజాశక్తి -అనకాపల్లి : వైసిపి పాలనలో అన్ని వర్గాలకు సముచిత స్థానాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్పించారని రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఆదివారం మండలంలోని సీతానగరంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నాడు నేడు నిధులతో అభివృద్ధి చేసిన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు బాల్ బ్యాడ్మింటన్ బ్యాట్లు పంపిణీ చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్‌ను గ్రామస్తులు గజమాలతో సత్కరించారు.కార్యక్రమంలో ఎంపిపి గొర్లి సూరిబాబు, సర్పంచ్ సుంకర చంటి, ఎంపిటిసి రాపేటి వెంకటేశ్వరరావు, వెంకుపాలెం సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు, సీతానగరం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన నూతన కార్యవర్గం

ప్రజాశక్తి- చోడవరం : మండలంలోని అడ్డూరు వద్ద ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో చోడవరం వాకర్స్ క్లబ్ పిక్నిక్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఓరుగంటి రాంబాబు, ప్రధాన కార్యదర్శి జాజుల జగ్గారావు, కోశాధికారిగా తట్టపర్తి సూరిబాబు, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఇటీవల మతి చెందిన వాకర్స్‌కు నివాళు లర్పించారు. కార్యక్రమంలో న్యాయవాది కాండ్రేగుల డేవిడ్, జెడ్‌పిటిసి మారిశెట్టి విజయ శ్రీకాంత్, ఎంఇఒ సత్యం, టివి.రమణ, దేవానందం, విశ్రాంత సిఐ యువి. సూర్య నారాయణ, ప్రేమ చంద్రశేఖర్, నాగ అప్పారావు, సుధీర్, పాలు శ్రీను, సుగ్గు అప్పలరాజు, కోకా రాంబాబు పాల్గొన్నారు.

కనువిందు చేసిన పొగమంచు

మంచులో ఎడ్ల బండి తోలుకొస్తున్న రైతు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పొగ మంచు కనువిందు చేసింది తెల్లవారుజాము నుంచి మంచి దట్టంగా కురుస్తూ, ఉదయం ఎనిమిది గంటలు దాటినా వీడకుండా ఏజెన్సీ ప్రాంతాన్ని తలపించింది. ఎదురుగా వస్తున్న కొద్దిదూరంలో ఉన్న వాహనాల సైతం కనిపించనంత దట్టంగా మంచు కురవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మండలంలో బుచ్చయ్యపేట, దిబిడి, చిన్నప్పన్నపాలెం, పి .భీమవరం బస్‌స్టాండ్, తదితర ప్రాంతాల్లో దట్టంగా పొగ మంచు కురిసింది. కసింకోట బంగారమెట్ట మార్గంలో పట్టపగలు కూడా లైట్లు వేసుకుని వాహనదారులు రాకపోకలు సాగించాల్సిన పరిస్థితుల్లో మంచు కురిసింది. ఏజెన్సీలోని లంబసింగి, వంజంగి ప్రాంతాలను తలపించేలా పొగ మంచు కురవడంతో ప్రకృతి ప్రేమికులు తన్మయులై ఆస్వాదించారు .

నాబ్ నిర్వాసితులకు తక్షణమే పెండింగ్ ప్యాకేజీ

దశలవారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు
జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి

ఆందోళనకారులతో మాట్లాడుతున్న జెసి కల్పనాకుమారి

ప్రజాశక్తి - రాంబిల్లి : నాబ్ నిర్వాసితుల సమస్యలన్నింటినీ ఒక్కటొక్కటిగా పరిష్కరిస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి మరోమారు భరోసానిచ్చారు. ఆదివారం35రోజులుగా సాగుతున్న నేవీ నిర్వాసితుల ధర్నా శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ప్రతి శనివారం నాబ్ నిర్వాసితుల సమస్యలను ఒక్కటొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. తక్షణమే నిర్వాసితులందరికీ పెండింగ్ ప్యాకేజీ అందిస్తామన్నారు. జెట్టి నిర్మించాలని నిర్వాసితుల డిమాండ్ ఇంకా పరిగణనలో ఉందని, ఇప్పటివరకు మంజూరు కాలేదన్నారు. ఎన్‌ఎఒబి ద్వారా 7.5నాటికల్ మైళ్ల వరకు జెట్టి నిర్మాణానికి అవకాశం లేదన్నారు. జెట్టి ఇవ్వని పక్షంలో ప్యాకేజీఇవ్వాలన్న నిర్వాసితుల డిమాండ్‌పై రెండో విడత సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటారన్నారు.వేరేచోటుకు తరలిపోతున్న నిర్వాసితులంతా జీవనోపాధి ఎలాగని ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, దీనిపై మూడు కంపెనీలను సంప్రదించామని, వాటిల్లో ఉద్యోగావకాశాలను కల్పిస్తామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఫిషరీస్ ఏడీ, ఆర్‌డిఒ చిన్నికృష్ణ, తహశీల్దార్ భాగ్యవతి పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రోత్సాహం

సమావేశంలో మాట్లాడుతున్నడూమా ఎపిడి రోజారాణి

ప్రజాశక్తి -కశింకోట : వైకల్యాన్ని జయించి, విభిన్నప్రతిభావంతులు అన్నింటా రాణించాలని డూమా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రోజారాణి అన్నారు ఆదివారం మండలంలోని బయ్యవరం ఆదర్శ పాఠశాల వద్ద వికలాంగుల దినోత్సవం ముగింపు సభలో మాట్లాడుతూ వైకల్యంతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీరిని సానుభూతితో కాకుండా వారిలో ఆత్మస్థైర్యం నింపేలా ప్రోత్సాహించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో 130మందికి వివిధ పోటీల్లో విజేతలుగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు గొల్లివిల్లి శ్రీనివాసరావు, ఎంపిటిసి గొన్న నాగసత్యనారాయణ, వాసవి క్లబ్ ప్రతినిధి వరహాలరావు, కొమాకులు వెంకటేశ్వరరావు ఆదర్శ పాఠశాల ప్రతినిధులు దేవర చిరంజీవి, గొన్నాబత్తుల నానాజీ పాల్గొన్నారు

గ్రీన్‌క్లబ్ సేవలు ప్రశంసనీయం : ఎస్ఐ

ఎస్ఐని సత్కరిస్తున్న గ్రీన్‌క్లబ్ ప్రతినిధులు

ప్రజాశక్తి-అనకాపల్లి : గ్రీన్ క్లబ్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎస్ఐ ఎల్.రామకృష్ణ అన్నారు. ఆదివారం గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో వాక్ ఫర్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలో మెయిన్ రోడ్డు, రింగ్ రోడ్డు, రైల్వే స్టేషన్ మీదుగా ర్యాలీ నిర్వహించి ప్రజలను చైతన్య పరిచారు. పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతలో క్లబ్బు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. గ్రీన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్ మాస్టర్ మాట్లాడుతూ భూగర్భ జలాలు పెరగాలంటే మొక్కలు విరివిగా నాటాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత అటవీ రేంజర్ బి వినోద్ కుమార్, కాండ్రేగుల సత్యనారాయణ(ఎస్ ఎఫ్ ఐ), కర్రి హనుమంతరావు, గంటల కష్ణ, బేతాళం శేష సాయి, పెంటకోట సురేష్, కొడమంచిలి సుందర శ్రీను, సత్తిబాబు, నిష్టల శ్రీనివాసరావు, గ్రంధి రాంజీ, నూకయ్య శెట్టి పాల్గొన్నారు.

పవన్‌కల్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి- అనకాపల్లి : జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేవరకు జనసైనికులు విశ్రమించరాదని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు శివశంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని గోలగాం గ్రామంలో జనసేన అనకాపల్లి మండలం, గ్రామ కమిటీ ఆత్మీయ సభ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పరుచూరి భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని అభినందించారు. అధికార ప్రతినిధి పరుచూరి భాస్కరరావు మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గం, జివిఎంసి ఐదు వార్డుల్లో కమిటీలు, సబ్ కమిటీల ద్వారా పార్టీని బలోపేతం చేస్తామన్నారు. మూడున్నరలో ప్రభుత్వం గానీ, మంత్రి అమర్నాథ్ గాని చేసిన అభివృద్ధిపై అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్‌లో చర్చకు సిద్ధమాయని సవాల్ విసిరారు. సమావేశంలో పార్టీ నాయకులు గంజి సత్యారావు, కోట్ని శ్రీరాములు దొర పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి నిర్వాసితుల సమస్యలు

ప్రజాశక్తి - రాంబిల్లి : నాబ్ నిర్వాసితుల సమస్యలపై శ్రీకాకుళం జిల్లా, పలాసలోని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజును ఆయన నివాసంలో కలిసి విన్నివించినట్లు నిర్వాసిత జెఎసి నేతలు తెలిపారు. దీనిపై మంత్రి వెంటనే స్పందించి, అనకాపల్లి జిల్లా కలెక్టర్‌తో ఫోనులో మాట్లాడి చర్చించారన్నారు. నిర్వాసిత సమస్యలపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాక సమస్యలన్నింటికీ సిఎం జగన్ దృష్టికి తీసుకెళతానని, హామీనిచ్చారని జెఎసి నేతలు తెలిపారు. మత్స్యశాఖకమిషనర్ కన్నబాబు, అనకాపల్లి జిల్లా కలెక్టర్, జెఎసి నేతలతో కాన్ఫరెన్స్ కాల్‌లో మాట్లాడి, సమస్యలపై చర్చించి నిర్వాసితులకు న్యాయం చేస్తానని హామీనిచ్చారని జెఎసి నేతలు తెలిపారు.

పట్టుబడిన 27 దున్నపోతులు

ప్రజాశక్తి - కశింకోట : మండలంలోని బయ్యవరం జాతీయ రహదారిపై ఆదివారం కంటైనెర్ లారీలో అక్రమగా తరలిస్తున్న 27 దున్నపోతులను కశింకోట ఎస్ఐ ఏ.ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు పశువులను అక్రమంగా కంటైనర్ లారీలో తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి బయ్యవరం జంక్షన్ వద్ద ఉదయం 10 గంటలకు మాటు వేసి పట్టుకున్నా మన్నారు. కెఎ 55 ఏ 1637 నెంబర్ గల కంటైనర్ లారీలో 27 దున్నపోతులను తరలిస్తుండగా లారీ డ్రైవరును పట్టుకుని అరెస్టు చేసారు పట్టుకున్న పట్టుకున్న 27 దున్నలను గోశాలకు తరలించారు. ఎస్ఐ ఆదినారాయణ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి -అనకాపల్లి : స్థానిక జివిఎంసి ప్రధాన ఉన్నత పాఠశాల 1975 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండలంలోని పిసినికాడ సత్యమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు గవ్వ రాంబాబు, బొప్పే ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కొణతాల రాజారావు, షేక్ ఇస్మాయిల్ ఆర్థిక సహకారంతో రాపేటి నారాయణరావు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో 80 మంది పూర్వ విద్యార్థుల కుటుంబాలతో పాల్గొని, ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా జరిపారు. బెంగళూరులో న్యూరాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న మళ్ల భాస్కరరావు తన ఉపన్యాసంతో అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో మళ్ల లోకేష్, పిళ్లా రామకష్ణ, ఒమ్మి సన్యాసిరావు, బచ్చు చిన్న చెంచయ్య పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీపసాద్ జన్మదిన వేడుకలు

టిడిపి సీనియర్ నేత లక్ష్మీ ప్రసాద్‌కు కేక్ తినిపిస్తున్న పీలా

ప్రజాశక్తి- అనకాపల్లి :తెలుగుదేశం సీనియర్ నేత, ప్రముఖ న్యాయవాది తలారి లక్ష్మీప్రసాద్ జన్మదిన వేడుకలు ఆదివారం ప్రైవేటు రెస్టారెంట్‌లో నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాల్గొనగా, లక్ష్మీప్రసాద్. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి బిసి సాధికారత సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ల సురేంద్ర, అర్బన్ జిల్లా కార్యదర్శి పోలారపు త్రినాథ్, 83వ వార్డు ఇన్‌ఛార్జి బొద్దపు ప్రసాద్, రాష్ట్ర మహిళా నేత కొణతాల రత్నకుమారి, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు పిట్ల రాజు, ఆకుల నానాజీ, వేగి కృష్ణ, పోతల శ్రీనివాసరావు, గోల్డ్ వాసు పాల్గొన్నారు.

'డర్టీ ఫెలో' చిత్రం పోస్టర్ ఆవిష్కరణ

అనకాపల్లి ప్రాంత నటులు నటించి, రాజ్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో నిర్మితమైన డర్టీ ఫెలో చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆవిష్కరించారు. చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మల్ల సురేంద్ర, పోలవరపు త్రినాథ్, కొణతాల రత్న కుమారి పాల్గొన్నారు.

మచ్చలేని నేత రోశయ్య

రోశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నరసింహమూర్తి

ప్రజాశక్తి.- అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ చరిత్రలో 18 సార్లు రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత కొణిజేటి రోశయ్యకే దక్కుతుందని పొట్టి శ్రీరాములు భావన నిర్మాత నిర్వాహకులు పిరాట్ల నరసింహమూర్తి అన్నారు. రోశయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక విశాఖ బస్‌స్టాప్ వద్ద రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా, మచ్చలేని నాయకునిగా అత్యంత సమర్థతతో పనిచేశారన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మైఖేల్, గంగుపాము నాగేశ్వరరావు, బిఎల్‌ఎన్ శర్మ పాల్గొన్నారు.

నవోదయ, సైనిక స్కూల్ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి -వడ్డాది : వడ్డాదిలో స్థానిక చైతన్య పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం నవోదయ, సైనిక్ స్కూల్ మోడల్ ప్రవేశ పరీక్ష విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సిహెచ్ రాంబాబు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి 175 మంది విద్యార్థులు మోడల్ పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నవోదయ, సైనిక స్కూల్ ప్రవేశపరీక్షపై సరైన అవగాహన లేని పరిస్థితుల్లో, అలాంటి విద్యార్థుల కోసం ఏటా ఈ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారుకార్యక్రమంలో రవి కాన్వెంట్, జాజిమొగ్గల స్కూల్ కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు సిఎం అధిక ప్రాధాన్యత

◆ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ ◆ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-నాతవరం: అభివృద్ధి పనులకు సిఎం జగన్ అధికంగా ప్రధాన్యత ఇస్తున్నారని నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ తెలిపారు. మండలంలో శృంగవరం గ్రామం నుండి కాకినాడ జిల్లా సరిహద్దు ఉప్పరగూడెం వరకు సుమారు మూడు కిలోమీటర్లన్న మేర సుమారు 12 కోట్లతో రోడ్డు విస్తరణ పనులను నర్సీపట్నం శాసనసభ్యులు ఉమా శంకర్ గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ, గతంలో ఏ నాయకుడు చేయలేని విధంగా వేల కోట్ల రూపాయలతో నర్సీపట్నం నియోజకవర్గానికి అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి దేశంలో ఒక్క వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని కొనియాడారు.రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేపడతామని తెలిపారు. కాకినాడ సరిహద్దు వద్ద గెడ్డపై తుఫాన్ సమయాల్లో చాలా ప్రమాదాలు జరుగుతున్నట్లు, ఆ సమస్య స్థానికులు తమకు వివరించడం జరిగిందన్నారు. వెంటనే ఈ విషయం ముఖ్యమంత్రికి తెలియజేసి రోడ్డు మంజూరు చేయించడం జరిగిందన్నారు. నాతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కోటి 50లక్షలతో పక్కా భవనాన్ని నిర్మించామని చెప్పారు. గునుపూడి పిహెచ్సికి రూ.25 లక్షలు మంజూరు చేశామన్నారు. చీడిగుమ్మల పీహెచ్సీకి నిధులు మంజూరు చేస్తామన్నారు. నర్సీపట్నం సిబిఎమ్ కాంపౌండ్ నుండి డిగ్రీ కాలేజీ వరకు రూ.25 కోట్లు రోడ్డుకు నిధులు అందించామన్నారు. ఈ విధంగా నర్సీపట్నం నియోజకవర్గానికి ఇన్ని వేల కోట్ల రూపాయలు ఇచ్చినందుకు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిని లక్ష్మణ మూర్తి, వైస్ ఎంపీపీ పైలు సునీల్, నాగ గోపి, స్థానిక సర్పంచ్ ఉలబాల శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు పైల పోతురాజు, సీనియర్ నాయకుడు సబ్బవరపు వెంకయ్య నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అడిగారా నాయుడు, మొత్తంశివాజీ, కనకరాజు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గణేష్

ఆందోళన చేస్తున్న మత్స్యకారులు

369వ రోజుకు మత్స్యకారుల ధర్నా

ప్రజాశక్తి-నక్కపల్లి: హెటిరో పైప్ లైన్‌కు వ్యతిరేకంగా మత్స్యకార జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత మహా ధర్నా ఆదివారం నాటికి 369 వ రోజుకు చేరింది. శిబిరం వద్ద మత్స్యకారులు పైప్‌లైన్‌కు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. మత్స్యకారుల జీవన విధానానికి నష్టం కలిగించే పైప్ లైన్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వకూడదని మత్స్యకారులు డిమాండ్ చేశారు. సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి మైలపల్లి మహేష్‌బాబు, మత్స్యకారులు గోసల సోమేశ్వరరావు, మైలపల్లి బాపూజీ, మైలపల్లి శివాజీ, కొత్వాల కాశి, కొడ కాశి, కారే కోదండరావు చొడిపల్లి రాజు, దేముడు, వీర్రాజు, చిరంజీవి పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుకు స్పెషల్ డ్రైవ్

జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ

ప్రజాశక్తి -అనకాపల్లి : 18 ఏళ్లు నిండిన పౌరులందరూ ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ కోరారు. ఆదివారం మండలంలోని సత్యనారాయణపురం, మూలపేట గ్రామాలతోపాటు, జివిఎంసి పరిధిలోని ఎఎంసి కాలనీ సచివాలయాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. సచివాలయంలో ఉన్న విఆర్ఒలు ఇంటింటికి వెళ్లి అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు నమోదు జరుగుతోందని, కొత్త ఓటర్ల నమోదుతోపాటు ఓటర్ల జాబితాలో సవరణకు అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్‌లోనూ ఓటు నమోదు చేసుకోవచ్చన్నారు. డిటి శ్రీరామమూర్తి, ఆర్ఐ రమేష్, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

క్యాంపెయిన్‌ను సందర్శిస్తున్న తహశీల్దార్

గొలుగొండ: మండలంలో బిఎల్ఓలు కొత్త ఓటర్ల నమోదును ఆదివారం నిర్వహించారు. ఏజెన్సీ లక్ష్మీపురం గ్రామంలో ఓటర్ల నమోదు ప్రక్రియను తహశీల్దార్ ఆనందరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక క్యాంపు నిర్వహణలో భాగంగా కొత్త ఓట్లను నమోదు చేయడం, ఓటర్ జాబితాలో సవరణలు బిఎల్వోల ద్వారా చేపడు తున్నామన్నారు. అర్హులు ఎవరైనా ఉంటే వెంటనే బిఎల్ఓలను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, వీఆర్వో శ్రీధర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెం: మండలంలో ఆదివారం కొత్త ఓటర్ల నమోదుకు పలు గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రసాదరావు మాట్లాడుతూ, 18 సంవత్సరముల నిండిన ప్రతి వ్యక్తి ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు నమోదుకు అర్హత ఉన్నవారు ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ఉన్న స్థానిక బిఎల్ఓలకు దరఖాస్తు అందజేయాలని ఆయన తెలిపారు. అనంతరం మాకవరపాలెం, తామరం, కొండల అగ్రహారం, లచ్చన్న పాలెం, పైడిపాల తదితరు గ్రామాల్లో ఓటర్ నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

సిబ్బందితో మాట్లాడుతున్న డిఆర్ఓ వెంకటరమణ

ఆలయానికి తరలి వచ్చిన భక్తులు

ఘనంగా మరిడమ్మ ఆలయం ప్రారంభం

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలోని జి.జగన్నాధపురం గ్రామంలో ఆదివారం మరిడమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తుల తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. చిన్నారులు చేసిన కోలాట ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆలయ ప్రారంభోత్సవ సందర్భంగా ఆలయం వద్ద అన్న సమారాధన నిర్వహించారు. పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు అమ్మవారిని దర్శించు కున్న వారిలో ఉన్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.

కోసిన వరి పొలం

వాతావరణం మార్పుతో..

రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి-రోలుగుంట: వాతావరణంలో మార్పుతో వరి రైతులు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచి వాతావరణం చల్లబడటం, చినుకులు పడటంతో రైతుల గుండెల్లో గుబులు మొదలైంది. వరి చేను కోతకు రావడంతో కొంత మంది కోతలు కోసేందుకు సన్నద్ధం అవుతున్నారు. రోలుగుంట, నిండుగొండ, వడ్డిప తదితర గ్రామాల్లో వరి కోతలకు రైతులు సిద్ధంగా ఉన్నారు. వాతావరణం అనుకూలిస్తే పంట కోసి కుప్పలు పెడతామని రైతులు చెబుతున్నారు.

గ్రామాల్లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట: మండలంలో తురకలపూడి, చింతపాక గ్రామాల్లో చోడవరం నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలపై గ్రామస్తులకు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. పెరిగిన ధరలు, నిరుద్యోగం, ఇసుక కొరత, నిరుద్యోగం తదితర అంశాలపై ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గోనూరు మల్లు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు, డొంకెన అప్పలనాయుడు, మాజీ డిసిసిబి డైరెక్టర్ కోరుకొండ రవికుమార్, సాయం శేషు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న తాతయ్యబాబు, మల్లునాయుడు

నేడు గొలుగొండలో..

ప్రజాశక్తి-గొలుగొండ: తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఈ నెల 5న గొలుగొండ మండలంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆ పార్టీ మండల అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తహశీల్దార్ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమన్ని ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని కోరారు.

పనులు ప్రారంభిస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

ప్రజాశక్తి-చీడికాడ : మండలంలోని కండివరం గ్రామం నుండి వీరభద్రపేట వరకు తారు రోడ్డు నిర్మాణంకు సుమారు రూ.35 లక్షల నిధులను మంజూరు కావడంతో పనులను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కురచా జయమ్మ నారాయణ మూర్తి, జడ్పిటిసి లాలం శారద వరలక్ష్మి జానకిరామ్, వైసిపి సీనియర్ నాయకులు సుంకర శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు మోసూరు సన్నిబాబు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ సూర్యనారాయణ, ఎంపీటీసీ గెంజి స్వాతి బాలాజీ, వీరభద్రపేట సర్పంచ్ నరసింహమూర్తి, కండివరం గ్రామ కమిటీ అధ్యక్షులు సుంకర కొండబాబు, మాజీ సర్పంచ్ ముత్యాల నాయుడు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అబ్బురపరిచిన నేవీ విన్యాసాలు

హెలికాప్టర్ల విన్యాసాలు

'ఇండియన్ నేవీ డే' సందర్భంగా ఆదివారం సాయంత్రం విశాఖ సాగరతీరంలో జరిగిన నౌకాదళ విన్యాసాలు ఆద్యంతం అబ్బురపరిచాయి. భారత నౌకాదళాలైన తూర్పు, పశ్చిమ, సదరన్ నేవల్ కమాండ్‌లకు చెందిన దేశీయ నౌకలు, జలాంతర్గాములు, యుద్ధ విమానాల తాకిడితో సాగరతీరంలో యుద్ధ వాతావరణం అలుముకుంది. రాకెట్ ఫైరింగ్ హెలికాప్టర్‌లు, చేతక్ యుద్ధ విమానాలు గగనతలం నుంచి దూసుకొస్తూ చేసిన సందడితో సాగర తీరం హోరెత్తింది. నగరం నలు మూలల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు.

తీరంలో యుద్ధ ట్యాంకుల మోహరింపు

నేవీ విన్యాసాలను తిలకిస్తున్న ప్రముఖులు

తీరంలో త్రివర్ణ విన్యాసం

ప్యారాచూట్‌తో విన్యాసం

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:మండలంలోని మత్స్యకార గ్రామమైన బంగారమ్మపాలెం గ్రామంలో అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భం గా స్థానిక మత్స్యకారులతో ఆమె మాట్లాడుతూ, వేటకు వెళ్లలేని సమయంలో తగిన పారితోషికం నేవీ అధికారులతో మాట్లాడి ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. మత్స్యకార సంఘాల నిధులను విడుదల చేశామని తెలిపారు. స్థానిక మత్స్యకారులు మాట్లాడుతూ, ఏడు సంఘాలకు గాను ఆరు సంఘాల నిధులు విడుదల చేసారని, ఒక్క సంఘం నిధులు విడుదల కాలేదని తెలిపారు. సంఘం నిధుల పరిమితి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో జయరాం, ఎస్డీసీ (నేవీ) లక్ష్మణమూర్తి, తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెసి

నినాదాలు చేస్తున్న గిరిజన ఉద్యోగుల కుటుంబీకులు

జిఒ 52ను రద్దు చేయాలని ఆందోళన

ప్రజాశక్తి - ములగాడ : అసలైన గిరిజనులకు తీవ్ర నష్టం చేకూర్చే జిఒ నెంబర్ 52ను తక్షణమే రద్దు చేయాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. జిఒ నెంబర్ 52ను రద్దు చేయాలంటూ సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చింది. ధర్నా సన్నాహక కార్యక్రమంలో భాగంగా షిప్‌యార్డు క్వార్టర్స్ కాలనీ వద్ద సంఘం ఆధ్వర్యాన తొలుత ఆందోళన చేపట్టారు. బోయ వాల్మీకినిగానీ, ఏ ఇతర కులాలనుగానీ గిరిజన జాబితాలో చేర్చొద్దని అన్నారు. గిరిజన జాతికి, చట్టాలకు ఇబ్బందులు కలిగించరాదన్నారు. కేంద్ర ప్రభుత్వం గిరిజన వ్యతిరేక నిర్ణయాలు చేయడం తగదన్నారు. అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం విశాఖ జిల్లా ప్రతినిధి కిముడు జానకిరామ్, నాయకులు అప్పలకొండ, రామ్‌ప్రసాద్, లక్ష్మి నాయుడు, సత్యనారాయణ, మత్స్యరాజు, బోడేశ్వరరావు, నారాయణ రావు, రవీంద్రనాథ్, రమణ ములపర్తి, సత్తిబాబు, కొండలరావు, గోపాలరావు, కల్యాణం, హిందుస్థాన్ షిప్‌యార్డు గిరిజన ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని కార్పొరేటీకరణ చేస్తూ, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని జొప్పిస్తున్నాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్ అన్నారు. విద్యార్థులకు తీవ్ర నష్టం చేకూర్చే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం డాబాగార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 34వ జిల్లా మహాసభలు జరిగాయి. వీటికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి ప్రమాదంలో ఉందన్నారు. ప్రధాని మోడీ పార్లమెంటులో చర్చించకుండా క్యాబినెట్ ఆమోదంతో నూతన విద్యా విధానాన్ని తీసుకు వచ్చారన్నారు. ఆర్ఎస్ఎస్, హిందూ మత భావజాలాన్ని అందులో ప్రవేశపెట్టారని తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలోని పాఠ్యాంశాలలో భగత్ సింగ్ పాఠ్యాంశాన్ని తొలగించి, తెల్ల దొర్లకు మద్దతుగా క్షమాభిక్ష లేఖ రాసిన సావర్కర్ పాఠాన్ని చేర్చారని తెలిపారు. ఈ నూతన విద్యా విధానం వల్ల ప్రాథమిక స్థాయి నుంచి విద్యారంగం నిర్వీర్యం అవుతుందన్నారు. నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మోడీ విధానాలను వ్యతిరేకిస్తూ హైదరాబాదులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జాతీయ మహాసభలు జరగనున్నాయని, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎంపిక చేసిన 750 మంది విద్యార్థులు, విద్యార్థినులు ప్రతినిధులుగా హాజరుకానున్నారని చెప్పారు. సభలో సంఘం జిల్లా కార్యదర్శి ఎల్‌జె.నాయుడు, అధ్యక్షురాలు బి.కుసుమ, నాయకులు ఎల్.చిన్నారి తదితరులు మాట్లాడారు. బి.గౌతమ్, పల్లవి, శ్రావణి, రాఘవ, దుర్గ తదితరులు పాల్గొన్నారు. సంఘం నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షునిగా శివ, కార్యదర్శిగా ఎల్‌జె.నాయుడు ఎన్నికయ్యారు.

వైద్యశిబిరానికి స్పందన

250 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-మాకవరపాలెం:మండలంలో శెట్టిపాలెం గ్రామంలో ఆదివారం ఓమ్ని హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు విశేష స్పందన లభించింది. ఈ క్యాంపులో పలువురకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సుమారు 250 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో శెట్టిపాలెం సర్పంచి అల్లు రామనాయుడు, జెడ్ గంగవరం సర్పంచి రమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి హాజరైన ఆసుపత్రి సిబ్బంది

అయోమయంలో జగనన్న గృహ లబ్ధిదారులు

▶▶ ముందుకు రాని నిర్మాణ సంస్థ ▶▶ చేపట్టని నిర్మాణ పనులు

ఫోటో.. ఆందోళన వ్యక్తం చేస్తూన్న మహిళలు

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం మేజర్ పంచాయతీ కొత్తకోటలో జగనన్న గృహ లబ్ధిదారుల్లో తీవ్ర అయోమయం నెలకొంది. ఏడాది కాలంగా ఇళ్ల నిర్మాణానికి నోచుకోక పోవడంతో పలువురు లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. గ్రామానికి చెందిన సుమారు 240 మంది పేదలకు జగనన్న గృహ పథకంలో భాగంగా దిబ్బలపాలెం సమీపంలో స్థలం కొనుగోలు చేసి ప్రభుత్వం పంపిణి చేసింది. ఇందులో సుమారు 106 మంది పేదలు సొంతంగా ఇల్లు నిర్మాణం చేసుకోలేక చోడవరానికి చెందిన ఓ సంస్థకు కాంట్రాక్ట్ పద్ధతిలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రభుత్వం ఇచ్చే లక్షా 80 వేలతో పాటు లబ్ధిదారుని వాటాగా మరో లక్షా 50 వేలు కలిపి ఇచ్చేందుకు తీర్మానం చేసుకున్నారు. మొదటి దఫాగా ఒక్కో లబ్ధిదారుడు రూ.25 వేల చొప్పున స్థానిక వైసీపీ నాయకులు మధ్య వర్తిత్వంతో చెల్లించారు. దీనికి స్థానిక నాయకుల రసీదులు కూడా ఇప్పించారు. ఇంత వరకూ బాగానే ఉన్నా సంస్థ ద్వారా నిర్మాణ పనులు సాగక పోవడంతో లబ్ధిదారులు పలు మార్లు స్థానిక పంచాయతీ కార్యాల యం వద్ద అందోళన చేశారు. ఇల్లు అయినా నిర్మించండి లేదా సొమ్ము అయినా తిరిగి ఇవ్వండి అంటూ నిలదీయడంతో స్థానిక నాయకులు సర్ది చెప్పుతూ వస్తున్నారు. కానీ ఇల్లు నిర్మాణ పనులు జరగ లేదు. దీంతో, ఎప్పుడు పనులు జరుగుతాయోనని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

లే అవుట్‌లో లబ్ధిదారులు